ప్రజాశక్తి

ఆదివారం 15 జూన్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు



నరసరావుపేట ప్రాంతంలో నారుమడిని సిద్ధం చేస్తున్న రైతులు (ఫైల్)



పిడుగురాళ్ల మండలం ధర్మవరం నర్సరీలో మిర్చి నారు

సాగుకు రైతులు సన్నద్ధం..

ఇంకా అందని విత్తనం

- మార్కెట్ దయాదాక్షిణ్యాలకు వదిలేసిన ప్రభుత్వం
- రైతు సేవా కేంద్రాలకు ఇంకా చేరని సబ్సిడీ విత్తనాలు
- పల్నాడులో వరిసాగు పెరిగే అవకాశం
- సగానికి పడిపోయిన మిర్చి సాగు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ముందస్తు వర్షాల నేపథ్యంలో పల్నాడు జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. జూన్ నెలలో 469.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవడంతో విత్తు పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే ప్రత్తి సాగు చేసిన పొలాల్లో మొలకలు ప్రారంభమయ్యాయి. ఇటీవలే ఏరువాక పౌర్ణమిని సైతం అట్టహాసంగా ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. అయితే అందుకు తగ్గట్టుగా విత్తనాలు మాత్రం ప్రభుత్వం అందుబాటులోకి తేలేదు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాల్సి ఉన్నా ఆ దిశగా చర్యలు లేకపోవడంతో రైతుల నుండి విమర్శలు వస్తున్నాయి. మరోవైపు ఇదే అదునుగా రైతుల నుండి దోపిడీకి విత్తన కంపెనీలు సిద్ధమయ్యాయి.

పల్నాడు జిల్లాలో ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం 5,24,740 ఎకరాల్లో సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా. ఇందుకుగాను ఖరీఫ్‌కు 94,622 మెట్రిక్ టన్నులు, రబీకి 2,57,143 మెట్రిక్ టన్నులు మొత్తంగా 351765 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ప్రస్తుతం ప్రధానంగా అవసరమైన విత్తనాల సరఫరాలో వైఫల్యం కనిపిస్తోంది. రాయితీపై రైతుసేవా కేంద్రాల ద్వారా విత్తనాలు ఇస్తారని రైతులు భావించినా వారికి నిరాశే ఎదురైంది. చివరికి దళారులపైన, బహిరంగ మార్కెట్‌పైన ఆధారపడక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలోనే నకిలీల భయమూ రైతులను వెంటాడుతోంది.

ప్రత్తి విత్తనాలు 450 గ్రాముల ప్యాకెట్ ధర రూ.901గా ప్రభుత్వం నిర్ణయించగా బహిరంగ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కొన్ని కంపెనీ విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఒకపక్క మిర్చి ధరలు లేక రైతులు నష్టాలు

▶ 2లో

పత్తి :	2,75,000
మిర్చి :	1,40,000
వరి :	96,500
కంది :	5,385
మినుము :	2,965
పెసర, నువ్వులు :	752
సజ్జలు :	1,020
మొక్కజొన్న :	1,937
ఇతర పంటలు :	1,180
మొత్తం :	5,24,740

విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి

యుఇఇయు రాష్ట్ర మహాసభలో నాయకుల పిలుపు - ఉత్సాహంగా ప్రారంభమైన మహాసభ

ప్రజాశక్తి-గుంటూరు



అమర వీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యుత్ రంగ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగులు, కార్మికులు వినియోగదారులతో కలిసి ఐక్య ఉద్యమాలు చేపట్టాలని నాయకులు పిలుపుచ్చారు. రెండ్రోజులపాటు జరిగే యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు) రాష్ట్ర 11వ మహాసభ గుంటూరులోని జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రారంభమైంది. తొలుత యూనియన్ జెండాను సిపిడిసిఎల్ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నాయకులు, ప్రతినిధులు పూలు వేసి నివాళి అర్పించారు. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి.సూరిబాబు అధ్యక్షతన ప్రారంభ సభ నిర్వహించారు. ఎల్.రాజు గత మహాసభ నుండి ఇప్పటి వరకూ మరణించిన కార్మిక ఉద్యమ నాయకులు, ప్రకృతి వైపరీత్యాలు, పహల్గామ్, అహ్మదాబాద్ విమాన ప్రమాదం మృతులకు సంతాపం తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులు మౌనం పాటించి సంతాపం తెలిపారు.

అనంతరం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కోశాధికారి ఎస్.రాజేంద్రన్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తన వైఫల్యాలను ప్రజలు ప్రశ్నించకుండా మతం, కులం, ప్రాంతం, భాష పేరుతో వారి మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను కార్పొరేట్లకు తాకట్టు పెడుతున్నాయన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేక జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ రంగం రాష్ట్రాల పరిధిలో ఉంటే

▶ 2లో



రోడ్డు విస్తరణ, డ్రెయినేజీలను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి చంద్రశేఖర్ తదితరులు

ప్రత్యామ్నాయాలను సిద్ధం చేస్తున్నాం

- త్వరలోనే శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనుల ప్రారంభం
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - గుంటూరు

శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నందున రాకపోకలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ రహదారులను సిద్ధం చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ప్రత్నామ్యాయ రహదారుల పరిశీలనలో భాగంగా మేయర్ కె.రవీంద్ర, కమిషనర్ పి.శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్‌తో కలిసి ఇన్నర్ రింగ్ రోడ్ నుండి రెడ్డిపాలెం రోడ్, సంజీవయ్య నగర్ గేటు నుండి నెహ్రు నగర్ గేటు వరకు, 3 వంతెనలు, శారదా కాలనీ రోడ్, కంకరగుంట ఆర్‌యుబి, కృష్ణ నగర్ రోడ్‌లను మంత్రి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెన పనులు జరుగుతున్న కాలంలో ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పలు రహదారులను జిఎంసి అభివృద్ధి చేసిందన్నారు. సంజీవయ్య నగర్ గేటు నుండి నెహ్రు నగర్ గేటు వరకు ప్రస్తుతం జరుగుతున్న పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తి చేసి రోడ్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. 3 వంతెనెల వద్ద

▶ 2లో



‘తల్లికి వందనం’ కోసం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి

తమకు ‘తల్లికి వందనం’ డబ్బులు జమకాలేదని స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు శనివారం ధర్నాకు దిగారు. మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు తమకు అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మున్సిపల్ కార్మికులకు అమలు చేస్తామనే హామీని కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ ఆలిం బాషకు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ స్పందిస్తూ డబ్బులు జమవ్వని వారి వివరాలు రాసివ్వాలని సూచించారు. కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరమ్మ, నాయకులు వై.శివనాగేశ్వరావు, పి.మేరీ, పి.తిరుపతమ్మ, ఎం.నాగార్జున పాల్గొన్నారు.




అండర్ - 19 క్రికెట్ టోర్నీలో వెస్ట్, కృష్ణా జట్ల విజయం



ప్రజాశక్తి -విజయవాడ

ఎసిఎ సెంట్రల్ జోన్ అండర్ -19 బాలికల అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో వెస్ట్ గోదావరి, కృష్ణా జట్లు విజయం సాధించాయి. ఎసిఎ స్టేడియంలో శనివారం ఉదయం వెస్ట్ గోదావరి ప్రకాశం జట్లు మధ్య జరిగిన మ్యాచ్‌లో వెస్ట్ గోదావరి జట్టు 53 పరుగులతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్ట్ గోదావరి జట్టు 50 ఓవర్లులో ఏడు వికెట్లు నష్టానికి 184 పరుగులు చేసింది. జట్టులోని పి.రిషికా కృష్ణన్ 86 పరుగులు చేశారు. ఎ. మల్లి 21 పరుగులు చేశారు. ప్రకాశం జట్లు బౌలర్ వి.సేతు సాయి 18 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీసుకున్నారు. అనంతరం 184 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ప్రకాశం జట్టు 43.3 ఓవర్లలో 130 పరుగులు చేసి అంతాఅ వుటయ్యారు. జట్టులోని సేతు సాయి 28 పరుగులు చేశారు. వెస్ట్ గోదావరి జట్టు బౌలర్లు కె.వై.ఎం.వల్లి 12 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, పి.కవిత 11 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసుకున్నారు. 53 పరుగుల ఆధిక్యతతో విజయం సాధించిన వెస్ట్ గోదావరి జట్టుకు నాలుగు పాయింట్లు ప్రకటించారు.

కృష్ణా 107 పరుగులతో విజయం : మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ కృష్ణా – గుంటూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో కృష్ణా జట్టు 107 పరుగుల ఆధిక్యతతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కృష్ణా జట్టు 50 ఓవర్లులో ఆరు వికెట్ల నష్టానికి 303 పరుగులు చేసింది. జట్టులోని వి.అక్షయ 70, ఆర్.చేతన ప్రియ 51, టి.గుణ చంద్రిక 43, ఎం.డి.మెహెక్ 40 పరుగులు చేశారు. గుంటూరు బౌలర్ బి.సాయి దీప్తి 30 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నారు. అనంతరం 304 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన గుంటూరు జట్టు 50 ఓవర్లులో 8 వికెట్లు నష్టపోయి 197 పరుగులు చేసి ఓటమి చెందింది. జట్టులోని ఎం.హాసిని 101 పరుగులు, కె.హరి ప్రియ 18 పరుగులు చేశారు. కృష్ణా బౌలర్లు బి.స్రవంతి 46 పరుగులిచి మూడు వికెట్లు, అంజన్ 24 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసుకున్నారు.

బోధనలో మెళకువలు అవసరం

ప్రజాశక్తి – విజయవాడ

కాలానుగుణమైన సాంకేతిక అంశాలు, మారుతున్న సమాజ అవసరాలు, విద్యార్థుల అభిరుచులు, తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా అధ్యాపకులు తమ బోధనను తీర్చిదిద్దుకోవాలని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వి.సుభాషిణి సూచించారు. కెబిఎన్ కళాశాల ఐ.క్యు.ఎ.సి విభాగం ఆధ్వర్యాన శనివారం అధ్యాపక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ అధ్యాపకులు విషయ నైపుణ్యాలతో పాటు నైతిక విలువలు, దేశభక్తి తదతర అంశాలకు కూడా స్థానం కల్పించాలన్నారు. నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకుంటూ విద్యార్థులు ఉన్నతమైన మార్గదర్శనం చేసే సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా, మానవీయ విలువలను బోధించే నేతలుగా, సంస్థ అభివృద్ధిలో భాగస్వాములుగా ఎలా నిలవాలో వివరించారు.

కార్మికుల నుండి నగదు వసూలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ప్రజారోగ్య కార్మికుల వద్ద అనధికారిక నగదు వసూళ్లు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో పారిశుధ్యం నిర్వహణపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరాన్ని బిన్‌ఫ్రీ సిటీగా చేయడానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కృషి చేయాలన్నారు. రానున్న 15 రోజుల్లో నగరంలో



మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

పారిశుధ్యం మెరుగవకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్య పనుల నిర్వహణలో కింది స్థాయి ఉద్యోగులు ఎవరైనా సహకరించకపోతే వారిపై రాతపూర్వక ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్మికుల దగ్గర అనధికారికంగా నగదు తీసుకొని హాజరు వేస్తున్నారని అనేక ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ విధంగా అందిన ఫిర్యాదులను పరిశీలించి, అటువంటి వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. నగరంలో పారిశుధ్యం మెరుగుదలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అవసరమైన మ్యాన్ పవర్, చెత్త తరలింపు ట్రాక్టర్లను అందజేస్తామని చెప్పారు. సమావేశంలో సి.య.ఓ.హెచ్ డాక్టర్ అమృతం, యస్.యస్‌లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రిలు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయటం సాధ్యపడుతుందని దేశ విద్యుత్ తొలి మంత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. సరళీరణ ఆర్థిక విధానాల ఫలితంగా విద్యుత్ రంగంపై కేంద్రం పెత్తనం పెరిగిందని, రాష్ట్రాల హక్కులను అణిచివేస్తోందని చెప్పారు. ప్రైవేటు సంస్థల వద్ద విద్యుత్ ప్రైవేటు సంస్థల వద్ద విద్యుత్ కొనుగోలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తున్న ఫలితంగా, అధిక ధరకు కొనుగోలు చేసిన రాష్ట్రాలు అప్పులపాలవుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే అదానితో చేసుకున్న ఒప్పందం ప్రకారం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్లతో వర్కర్లు పెద్ద సంఖ్యలో ఉపాధి కోల్పోతారన్నారు. విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉత్తరప్రదేశ్‌లో కార్మిలు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా జులై 2న దేశ వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. యుపిలో రూ.1300 కోట్ల డిస్కం ఆస్తులను రూ.175 కోట్లకే ప్రైవేటు వారికి అప్పగించారన్నారు. ఛండీఘర్, జమ్మూ కాశ్మీర్, బెంగాల్, ఎపి, తెలంగాణాలోనూ ఉద్యమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ పోరాటాలను మరింత ఉధృతం చేసి, విద్యుత్ రంగాన్ని పరరిక్షించుకోవాలని చెప్పారు.

మహసభలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి సౌహార్ధ సందేశం అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యుత్ రంగం ప్రైవేటు పరం కాకుండా స్ఫూర్తిదాయకమైన పోరాటాలు చేపట్టాలని కోరారు. ఇటీవల కాలంలో తెలంగాణాలో విద్యుత్ ఉద్యోగుల ఆందోళనలను ప్రతినిధులకు వివరించి స్ఫూర్తి నింపారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టి గత మహాసభ నుండి నేటి వరకూ రాష్ట్రంలో చేపట్టిన ఉద్యమాలు, ఆందోళనలు, వాటి అనుభవాలను వివరించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో విద్యుత్ ప్రేవేటీకరణ అనుభవాలు కళ్లకు కనిపిస్తున్నా ఏపీలో మాత్రం మూడు ప్రధాన పార్టీలు కేంద్రం విధానాలకు లొంగిపోయి ప్రజలపై భారాలకు సిద్ధం అయ్యాయన్నారు. రాష్ట్రంలో గ్రేడ్ 2 జెఎల్‌ఎంలు దాదాపు 200 మంది విధి నిర్వహణలో చనిపోయారని, మరో 200 మంది వికలాంగులుగా మారారన్నారు. లైన్‌మెన్లపై, ఇతర విభాగాల సిబ్బందిపై తీవ్రమైన పని ఒత్తిడి పెరిగిందన్నారు. గతంలో ఒక్కొక్క లైన్‌మెన్ పరిధిలో 1500 మంది వినియోగదారులు ఉంటే నేడు 4వేలకుపైగా ఉన్నాయన్నారు. పెరిగిన సర్వీసులకు అనుగుణంగా సిబ్బంది పెరగకపోగా, రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన స్థానాలు భర్తీ చేయట్లేదని వివరించారు. మరోవైపు 15 ఏళ్ల వరకూ ప్రమోషన్లు రావట్లేదన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగులు, వర్కర్ల సమస్యలతోపాటు, విద్యుత్ రంగం పరిరక్షణ కోసం యూనియన్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. గుర్తింపు యూనియన్ కోసం ఎన్నికలు నిర్వహించాలని సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని, దీనివల్ల ప్రజలపై భారాలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయ రంగంతో సహా ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలు రద్దు అవుతాయని, ప్రైవేటీకరణ విద్యుత్ కార్మికులతోపాటు, వినియోగదారులకు నష్టదాయకమని తెలిపారు. గతంలో ఎన్‌జిఒల కంటే విద్యుత్ ఉద్యోగులకు అధిక వేతనాలు ఉండేవని, 2024లో ఒప్పందం వల్ల 23 శాతం నుండి 8 శాతానికి తగ్గించి ద్రోహం చేశారని, కాంట్రాక్ట్ వర్కర్లతో నియామకాలు చేపట్టి అతి తక్కువ జీతాలు ఇస్తున్నారని వివరించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలన్నారు. మహాసభలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ ప్రసంగించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముజరఫర్ అహ్మద్, యుఇఇయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.నాగబ్రహ్మాచారి, వి.సత్యనారాయణ, పి.ప్రసాద్, శివప్రసాద్, గుంటూరు జిల్లా అధ్యక్షులు వి.రాంప్రభాకర్, పల్నాడు ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారెడ్డి, డివిజన్ అధ్యక్షులు జె.చెన్నకేశవులు, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మణరావు, డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఇంకా అందని విత్తనం

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొనగా మరోవైపు మళ్లీ అధిక ధరలకు విత్తనాలు కొనాల్సిన దుస్థితి నెలకొంది. డిమాండ్ ఉన్న ఆర్మూర్ రకం మిర్చి విత్తనాలు కిలో ధర రూ.90 వేలు నుండి రూ.లక్ష వరకు అమ్ముతున్నట్లు తెలిసింది. పల్నాడు జిల్లాలో 96,500 ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా. ఇందుకుగాను 22 వేల క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సైతం జిల్లా వ్యవసాయాధికారులు పంపించారు. అయితే 12,300 క్వింటాళ్ల వరి విత్తనాలను కిలోకు రూ.5 చొప్పున రాయితీపై అందిస్తామని అధికారులు ప్రకటించారు.

నకిలీ విత్తనాలు అరికట్టేందుకు నిఘా

ఐ.మురళి, పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి



లూజు, నకిలీ విత్తనాలు అరికట్టేందుకు విత్తన దుకాణాల దగ్గర నుండి నర్సరీలు, రవాణా శాఖ శాఖ కార్యాలయాల్లో తనిఖీలు చేస్తున్నాం. రైతులు బృందగా ఏర్పడి తమకు కావాల్సిన విత్తనాల కోసం రైతు సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకుంటే నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తాం. మిర్చి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే దుకాణ దారుని లైసెన్స్ రద్దు చేస్తాం. రైతులు గుర్తింపు పొందిన డీలర్ వద్ద నుండే విత్తనాలు కొనడంతో రసీదునూ తప్పనిసరిగా తీసుకోవాలి.

మిగతా విత్తనాలను రైతులు వ్యవసాయ శాఖ వద్దే పూర్తి ధర చెల్లించి కొనుక్కోవాలి. లేకుంటే బహిరంగ మార్కెట్‌లో కొనుక్కోవాలి. సాధారణంగా 25 కిలోల వరి విత్తనాల టిక్కి రూ.1200–1500 వరకు ఉంటుంది. అయితే దీన్ని బహిరంగ మార్కెట్‌లో కొనాలంటే డిమాండ్ ఆధారంగా పెరిగే ధరకు అంతే ఉండదు. గతేడాది జెజిఎల్ 384 రకం వరి విత్తనాలు కోసం విత్తన కేంద్రాల వద్ద భారీగా క్యూలో నిల్చుని నానా అగచాట్లు పడినా విత్తనాలు దొరకలేదు. ఈ ఏడాది కూడా ఈ రకానికి బాగా డిమాండ్ ఉంటుందని భావించిన దళారులు ఈ రకం విత్తనాలను ఇప్పటికే బ్లాక్ చేసినట్లు సమాచారం. ముందస్తు వానలకు తోడు ఈ ఏడాది సాగర్ జలాలు ముందుగానే విడుదల చేస్తామని సిఎం ప్రకటించిన నేపథ్యంలో పల్నాడు జిల్లాలో వరిసాగు ఎక్కువయ్యే అవకాశం ఉంది. దీనికి తగ్గట్టుగా విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచకుంటే తాము మార్కెట్‌లో వెదుక్కోక మరో మార్గం ఉండదని, ఈ సందర్భంలో దళారులు దోపిడీకి తాము గురికాక తప్పదని రైతులు భావిస్తున్నారు.

సగానికి తగ్గిన మిర్చి సాగు

గతేడాది పల్నాడు జిల్లాలో 3,10,460 ఎకరాల్లో మిర్చి సాగైంది. పంట చేతికొచ్చేనాటికి ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలు చవి చూశారు. దీనికితోడు తెగుళ్ల బెడదతో పైరును కాపాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడ్డారు. ఈ అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది మిర్చి సాగు సగానికి తగ్గింది. దీనిస్థానంలో మొక్కజొన్న సాగు పేరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తం సాగులో అధిక భాగం పత్తి వేసే అవకాశం ఉన్న దృష్ట్యా మిర్చితోపాటు పత్తివిత్తనాల్లో నకిలీలు లేకుండా చూడాలని, ధరలను నియంత్రించాలని రైతులు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయాలను సిద్ధం చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే అధికారులతో సమన్వయం చేసుకొని, వర్షాలకు మురుగు నిల్వకుండా శాశ్వత ప్రాతిపదికన డ్రెయిన్ నిర్మాణ చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరానికి శంకర్ విలాస్ వంతెన కీలకమని, వంతెన పనులు ప్రారంభానికి ముందే ప్రత్యామ్నాయ రాకపోకల మార్గాలను జిఎంసి నుండి సిద్ధం చేస్తున్నామని ఆయా మార్గాల్లో ట్రాఫిక్‌కు అడ్డంకి లేకుండా ప్రజలు సహకరించాలని కోరారు. రోడ్లు, డ్రెయిన్ల ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించకుంటే తామే తొలగింపజేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్‌ఓబికి 3 వంతెనల మార్గం అతి ముఖ్యమైన ప్రత్యామ్నాయ మార్గమని, ఇటీవల వర్షాలకు నీరు నిలిచి ఈ ప్రాంతం ఇబ్బందిగా మారిందని అన్నారు. అరండల్‌పేట నుండి వచ్చే మురుగు 3 వంతెనల వద్దకు రాకుండా బుచ్చయ్యతోటవైపు వెళ్లేలా కల్వర్ట్, బొంగరాలబీడు 1వ లైన్ నుండి బుచ్చయ్యతోటలోకి కనెక్ట్ అయ్యేలా మేజర్ డ్రెయిన్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యటనలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, ఎస్ఇ నాగమల్లేశ్వరరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వరరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.





మానవహారంగా ఏర్పడిన పోలీసులు

మద్యపాన దుష్ఫలితాలపై అవగాహన

ప్రజాశక్తి–ఈపూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు మండల కేంద్ర మైన ఈపూరు గ్రామంలో శనివారం మద్య పాన దుష్ఫలితాలపై స్థానిక ఎక్సైజ్ పోలీసులు ప్రజ లకు అవగాహన కల్పించారు. అనంతరం మానవ హారం గా ఏర్పడి మద్యపానం, నాటు సారాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కె.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి – తెనాలి

పట్టణంలో బాలిక అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని చెంచుపేటకు చెందిన 17 ఏళ్ల బాలిక తొమ్మిదో తరగతి వరకు చదువు కుంది. ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటోంది. శుక్రవారం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు స్నేహితుల ఇళ్లల్లో గాలించినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసు లను ఆశ్రయించారు. త్రీటౌన్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

కాలువలోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి – తెనాలి

కారు ఆదుపు తప్పి కాల్వలోకి బోల్తా కొట్టిన సంఘటన రూరల్ గ్రామం కొలకలూరులో శనివారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం కొలకలూరు నుంచి గుడివాడ వెళ్లే రోడ్డు మలుపులో కొమ్మమూరు కెనాల్‌లోకి కారు బోల్తా కొట్టింది. డ్రైవరు నిద్రమత్తులోకి జారడంతో ఘటన జరిగినట్టు తెలు స్తోంది. గుడివాడకు చెందిన కారుగా తెలిసింది. కాల్వ అంచులోకి కారు పడడం, కాలువలో నీరు లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. ప్రమాద సమయంలో కారులో ఇరువురు వ్యక్తులు ఉన్నట్లుగా స్థానికులు చెబుతున్నారు.



పిటిజి ప్రిన్సిపాల్‌గా మురళి శ్రీనివాస్

ప్రజాశక్తి – విజయపురిసౌత్

స్థానిక పిటిజి కళాశాల ప్రిన్సిపాల్‌గా మురళి శ్రీనివాస్ శని వారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ప్రిన్సిపల్‌గా పని చేసిన పొన్నూరి. శామ్యూల్ జోబ్ సాధారణ బదిలీలో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్లకు వెళ్లారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రిన్సిపల్ మురళి శ్రీనివాస్ అన్నారు. ప్రిన్సిపల్ కు ఉపాధ్యాయులు ఉయ్యాల రోహిణి, దయాకర్, హనుమాన్‌నాయక్, రామచందర్, పద్మా వతి, రవి, సావిత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

ద్విచక్ర వాహనాల వరుస చోరీలు

ప్రజాశక్తి – మాచర్ల

మాచర్ల పట్టణంలో శుక్ర శనివారాల లో వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీలు జరగడంతో ప్రజల ఆందోళన చెందు తున్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని పాత బజారు బురుజు సెంటర్ వద్ద ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనం చోరీ గురైంది. గోపువరపు గురువులు తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు పార్క్ చేసుకొనడం అలవాటు. శుక్రవారం రాత్రి పార్క్ చేసిన బండి శనివారం ఉదయం లేచి చూసేసరికి కనిపిం చలేదు. హోండా డీలక్స్ బండి మాయమైపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో పట్టణ ప్రధాన సెంటర్లో వాసవి కాంప్లెక్స్ ఎదురుగా పార్కింగ్ ప్లేస్లో పార్క్ చేసిన దిచక్రవాహనం చోరీకి గురైంది. రెంట చింతల మండలం రెంటాలకు చెందిన గొంటు వెంకటరెడ్డి భార్యతో కలిసి పిల్లల పుస్తకాలు కొనుగోలు చేసేందుకు మాచర్ల వచ్చాడు. ఎపి07డిహెచ్7317 హీరో బైకును పార్కింగ్ ప్లేస్‌లో పార్క్ చేసి పుస్తకాలు కొనుగోలు చేసి వచ్చి చూసేసరికి బండి కనిపించలేదు. అంతా పది నిమిషాలు వ్యవధిలో బండి చోరీకి గురైంది. వెంకట్ రెడ్డి కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలా పట్టణం లో పదుల సంఖ్యలో బైకులు చోరీకి గురవుతున్నాయి. పట్టణంలో జరుగు తున్న వరుస దొంగతనాలతో ప్రజల హడలిపోతున్నారు. పోలీస్ అధికారులు దృష్టి సారించి వాహనాల చోరీని అడ్డుకోవాలని, చోరీకి పాల్పడే వారిని కఠినం గా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



చోరీకి గురైన గొంటు వెంకటరెడ్డి వాహనం



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

ప్రజాశక్తి – చేబ్రోలు

వేజెండ్ల, శలపాడు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్ సిసి రోడ్లు సిసి డ్రైన్లు మంచినీటి పైపులైన్లు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే నరేంద్రకు మహిళ లు హారతులుపట్టి స్వాగతం పలికారు. వృద్ధులు విద్యార్థులు మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. శనివారం దాదాపు రూ. 87.27 లక్షలు అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ తాగునీటి సరఫరాలో భాగంగా వేజండ్లలో రూ. 25.27లక్షల రూపాయలతో వాటర్ బోర్స్ మరియు పైప్‌లైన్లు 27 లక్షలు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నిధులు, రూ. 14 లక్షల ఎంపిపి 15 వ ఫైనాన్స్ నిధులు 15 లక్షల డి ఎం ఎఫ్ నిధులతో సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీలు మరియు సుమారు రూ.50 లక్షలతో వేజెండ్లలోని 3 ట్రాన్స్ఫారాలను ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు రూ.33.41 లక్షలతో శలపాడు గ్రామంలో రూ. 6 లక్షల రూపాయల మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము నిధులు, రూ. 6.20 లక్షల ఎంపిపి 15 వ ఫైనాన్స్ నిధులు , రూ.2.70 లక్షల జిపిజి ఎఫ్ం 15వ ఫైనాన్స్ రూ. 15 లక్షల డిఎంఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్స్, వాటర్ పైప్ లైన్లు , మంచినీటి బోర్ల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మొత్తం 416 మంది విద్యార్థులకు రూ. 54 లక్షలు తల్లికి వందనం పథకం ద్వారా జమ చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని పూర్తి చేయటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు , తహసిల్దార్ కె శ్రీనివాస్ శర్మ , మండల పరిషత్ అభివఅద్ధి అధికారి ఊహారాణి , పంచాయతీ కార్యదర్శులు శరణు వేణుగోపాలరావు , జి సుభాష్ చంద్రబోస్ , ఆర్డబ్ల్యూఎస్ ఏపి శ్రీనివాసరావు , పి ఆర్ డి ఈ ప్రసాద్ , ఏపీఎం శ్రీలక్ష్మి , తెదేపా మండల అధ్యక్షులు మైలా వెంకట రామరాజు, తెలుగుదేశం – జనసేన – బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ల్యాండ్ పత్రాలు పోయినవి

జంగటి అంకమ్మ పిడుగురాళ్ల మండలం, పెద్దఅగ్రహారం గ్రామానికి చెందిన ఆమె యొక్క House Document No. 528/1997 పిడుగురాళ్ల సబ్‌రిజిస్టర్ ఆఫీసు వారిచే రిజిస్టర్ కాబడిన లాండ్‌పత్రాలు తీసుకొని ది. 27-05-2025 న ఆమె వారి గ్రామము నుండి పిడుగురాళ్ళ లోని బజార్ బ్యాంక్ వద్దకు వచ్చి బ్యాంక్ పని చూసుకొని ఇంటికి వెళ్ళుచుండగా పైన తెల్పబడిన నా పత్రాలు మార్గమధ్యలో జారిపోయినవి. కావున మీకు ఎవరికైనా సదరు House Document No. 528/1997 పత్రాలు దొరికిన ఈ క్రింది ఫోన్ నెంబర్ 9982320999కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:: TENALI

O.S.NO.249/2024 **Hearing Date:-18.06.2025**

BETWEEN:

Plaintiff :- Bank of Baroda, Angalakuduru Main Road, Tenali Mandal, Guntur District, Rep. By Its Senior Manager

AND

Defendants: The 1st Defendant is Rajeswari Silver Works Rep by its Proprietor, Pawar Rajeswari, W/o Kundalik Pawar, R/o. D.No. 16-26-2, MNR Street, Sharaaf Bazaar, Tenali, Guntur-522201, Cell No. 8886936914

The 2nd Defendant is Vishal Pawar kundalik, S/o Kundalik Pawar R/o. D.No. 16-26-2, MNR Street, Sharaaf Bazaar, Tenali, Cell No. 9975464736

The 3rd Defendant is Vikas Pawar kundalik S/o Kundalik Pawar R/o. D.No. 16-26-2, MNR Street, Sharaaf Bazaar, Tenali, Cell No. 9000573827

సదరు పత్రిక ప్రకటన మూలముగా తెలియపరచునది సదరు పైన ఉదహరించిన ప్రతివాదులకు ఎన్ని పర్యాయములు, సదరు పైన ఉదహరించిన చిరునామాలకు దావాసమనులు శ్రీ కోర్టు వారి ద్వారా పంపించినను, మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించినను అమలు కాకపోవుట మూలముగా శ్రీ కోర్టు వారు సమనులు అమలు నిమిత్తము Substituted service క్రింద ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు గాన ఈ పత్రిక ప్రకటన ఇవ్వడమైనది ఈ ప్రకటన చూసి శ్రీ కోర్టు వారి యెదుట ది.18.06.2025వ తేదీన హాజరు కావలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది. From:-Principal Junior Civil Judge Tenali

To

1) రాజేశ్వరి సిల్వర్ వర్క్స్, ప్రొపరైటర్ పవర్ రాజేశ్వరి, W/o. కుండలీక్ పవర్, డోర్ నెంబర్.16-26-2, ఏం.ఎన్.ఆర్ స్ట్రీట్, శరీఫ్ బజార్, తెనాలి

2) విశాల్ పవర్ కుండలిక్, S/o కుండలీక్ పవర్, డోర్ నెంబర్.16-26-2, ఏం.ఎన్.ఆర్ స్ట్రీట్, శరీఫ్ బజార్, తెనాలి

3) వికాస్ పవర్ కుండలీక్, S/o కుండలిక్ పవర్, డోర్ నెంబర్.16-26-2, ఏం.ఎన్.ఆర్ స్ట్రీట్, శరీఫ్ బజార్, తెనాలి

సైబర్ క్రైమ్ మోసాల పట్ల అప్రమత్తత అవసరం : సిఐ

ప్రజాశక్తి – మేడికొండూరు

సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్ర మత్తంగా ఉండాలని మేడికొండూరు సిఐనాగూర్ మేరా సాహెబ్ అన్నారు. మండలంలోని పేరేచర్ల జంక్షన్లో శనివారం సాయం త్రం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగూర్ మీరాసాహెబ్ మాట్లాడుతూ సోషల్ మీడి యా లింకుల ద్వారా, బ్యాంకు కార్డులో అప్డేట్ పేరుతోటి, పలు రకాల మోసాలతో సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. ఇలాంటి వాటి పట్ల ప్రజలు ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరి చితమైన లింకులను క్లిక్ చేయకూడదని, బ్యాంకు సిబ్బందుల అవతారం తో ఫోన్ చేసిన ప్పుడు వారికి ఓటిపిలు చెప్పకూడదని ప్రజలకు సూచించారు. పొరపాటున సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు, వ్యాపారస్తులు, పెరేచర్ల గ్రామప్రజలు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న సింహాచలం

యోగాంధ్రకు ముస్తాబవుతున్న వర్సిటీ

ప్రజాశక్తి – ఎఎన్‌యు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న యోగాంధ్ర 2025కు ఆచార్య నాగార్జున విశ్వావిద్యా లయం శరవేగంగా ముస్తాబు అవుతుంది. విశ్వవిద్యాలయ ప్రాంగణం లో క్రీడ మైదానం, లంకపల్లి బుల్లయ్య ఇండోర్ స్టేడియం, వర్సిటీ ప్రధాన రహదారి, గ్రంథాలయం పరిసర ప్రాంతాలలో వివిధ సుందరీకరణ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి. సింహాచలం యోగాంధ్ర ఏర్పాట్లను పర్యవేక్షించారు. వర్సిటీ మెయిన్ గేట్ నుండి గ్రంథా లయం, స్పోర్ట్స్ హాస్టల్ వరకు సుందరీకరణ పనులను వేగవం తం చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. యోగాంధ్ర 2025లో భాగంగా ఈనెల 16వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ప్రత్యేక మెగా ర్యాలీ నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వర్సిటీ బాలుర వసతి గృహా ల చీఫ్ వార్డెన్ ఆచార్య కే మల్లికార్జున్, ఇంజనీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, అసిస్టెంట్ ఇంజనీర్ డి. సతీష్ కుమార్, వసతి గఅహాల డిప్యూటీ వార్డెన్లు డాక్టర్ కే శశిధర్, డాక్టర్ పి భరత్, డాక్టర్ ఎన్. బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి జూనియర్ డివిజన్ వారి కోర్టులో

ఓ.యస్. నెం. 13/2025

గణేశుని కోటేశ్వరరావు .... వాది

ఎదిరి

గణేశుని హరిబాబు ... ప్రతివాది

టు :

ప్రతివాది : గణేశుని హరిబాబు, తండ్రి: వెంకటేశ్వర్లు, హిందు, వయస్సు 45 సం॥లు, ఆర్/ఓ. విశ్వబ్రాహ్మణ కాలనీ, పెదనందిపాడురోడ్డు, చిలకలూరిపేట, పల్నాడుజిల్లా.

చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారు మీకు నోటీసులు ఎన్ని పర్యాయాలు పంపిననూ తీసుకోకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసియున్నారు. సదరు ఆర్డరు ప్రకారం ది. 27-6-2025 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ, శ్రీ కోర్టువారి ముందు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయట మైనది.

(శ్రీ కోర్టువారి ఆదేశానుసారం)

వాయిదాతేది : 27-6-2025

డి.వి.నాగరాజు,
వాది తరఫు న్యాయవాది,
స్థలం : చిలకలూరిపేట. **చిలకలూరిపేట.**
సెల్ : 9849361677



మంత్రితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ

కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, కమ్యునికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. గుంటూరులోని మంత్రి కార్యాలయంలో కలిసి నియోజకవర్గ అభివద్ధి పై చర్చించారు. ఆయన వెంట సత్తెనపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు ఉన్నారు.



అవార్డు అందజేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

సామాజిక కార్యకర్త శ్రీనివాసరావుకు అవార్డు


ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కృత్రిమంగా తయారు చేసేందుకు వీలులేని రక్తాన్ని దానం చేసేందుకు యువత, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని సామాజిక కార్యకర్త నరసరావుపేట పట్టణ వాసి శ్రీనివాసరావు అన్నారు. 2005 నుండి అనేక మందితో బాధితులకు రక్తదానం చేయిస్తున్నారు. రక్త దానం ఆవశ్యకత గురించిప్రచారం నిర్వహించి ఏడాదికి 750 మందిచే (కనీసం రోజుకు ఇద్దరు) రక్త దానం చేయిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా గుంటూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ ఇడి.రామారావు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు శ్రీనివాసరావుకు అవార్డు ప్రదానం చేసి సత్కరించారు. కరోనా విపత్కర కాలంలో రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా చేసిన సేవలను ప్రశంసించారు. అవార్డు అందుకున్న సామాజిక కార్యకర్త శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్ళలో 15 మందితో రక్తదానం చేయించాననీ, రక్తదానం చేయడం వల్ల రక్తం శుద్ధి జరిగి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఆపత్కాలంలో క్షతగాత్రులకు రక్తం అవసరమన్నారు. రక్తదానం చేస్తే నీరసం వస్తుందనే భయంతో పలువురు ముందుకు రావడం లేదనీ, దీనిపై అపోహలు విడనాడాలని అన్నారు.

పల్నాడులో సినీ పరిశ్రమను అభివృద్ధి చేయాలి

సినీ నటుడు షేక్ రఫీ అహ్మద్

ప్రజాశక్తి - మాచర్ల



షేక్ రఫీ అహ్మద్

వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో ప్రభుత్వ, మెట్ట భూములు ఆధికంగా ఉన్నాయని, ఎకరం రూ. రెండు నుంచి ఐదులక్షల్లో ప్రైవేటు భూములు దొరుకుతాయని, మాచర్లకు నాగార్జున సాగర్ మధ్యలో ఉన్న ప్రభుత్వ భూములు సినీ పరిశ్రమ ఏర్పాటుకు అనువైనవని మాచర్లకు చెందిన సినీ నటుడు షేక్ రఫీ అహ్మద్ అభిప్రాయపడ్డారు. పర్యాట రంగానికి ప్రభుత్వం పారిశ్రామికస్టేటస్ ఇచ్చిందని, ప్రపంచ పర్యాటకకేంద్రమై నాగార్జునసాగర్‌లో త్వరలో విమానాశ్రయం నిర్మించబోతున్నారని, హైవే రోడ్డు కనెక్టివిటి వుందని కాబట్టి రవాణా వసతికి ఇబ్బంది ఉండదన్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్ పల్నాడు జిల్లా నుండి వెళ్తుంది, నాగార్జున సాగర్ కుడి కాలువ పల్నాడు ప్రాంతంలో నుండి వెళుతుందని, సువి శాల మైన నల్లమల అటవీ ప్రాంతం అనువైనదన్నారు.

ఉపాధి హామీ వేతన బకాయిలు ఇవ్వాలి



ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న రవిబాబు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పాలకులు ఉపాధి హామీ ఉసురు తీయ చూస్తున్నారని ఉపాధి హామీ పథకాన్ని కాపాడు కోవడానికి వేతన దారులందరు సంఘటితం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రవిబాబు అన్నారు. మండల పరిధిలో గలయడవల్లి, బొప్పుడి గ్రామాలలో శనివారం ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడుతున్న ఉపాధి హామీ ఉసురు తీయటానికి పాలకులు కుట్రలు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం తీవ్రమైన కోత విధిస్తోందని 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రస్తుత సంవత్సరం వరకు రూ.25వేల కోట్లను కోత విధించడంతో వారం వారం అందాల్సిన వేతనాలు నెలలు తరబడి రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనులు లేని సమయంలో కుటుంబ అవసరాల కోసం తీసుకున్న రుణాల చెల్లింపుల కోసం, బిడ్డల చదువుల కోసం ఉపయోగ పడతాయని ఉపాధి పనులకు వెళ్తుంటే నెలలు తరబడి వేతనాలు రావడం లేదని ఆయన అన్నారు. ఉపాధి వేతనదారులకు కనీసం పథకంలో ప్రథమ చికిత్సకిట్లు కూడా ఇవ్వలేని దుస్థితికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. వేసవిలో పని చేసినందుకు పలుగు, పారా, మజ్జిగ, మంచినీరు, వేసవి, ఇతర అలవెన్సులు అందించాల్సి ఉండగా ఇవ్వక పోవడం అన్యాయమన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు వేతన దారుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. పథకాన్ని అమలు చేయడం కోసం శ్రమశక్తి సంఘాలు ఏర్పాటు చేసి మేట్లు ద్వారా పనులు చూపించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన ప్పటికీ అమలు చేయక పోవడం అన్యాయమనీ, మేట్ల వ్యవస్థను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం గిట్టుబాటు గాక రైతాంగం పంటలు వేయటానికి, పొలాలను సన్నద్ధం చేయటానికి ఆలస్యమయ్యే పరిస్థితులు ఉన్నందున కొత్తగా పనులను గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్.లూథర్, వెంకట స్వామి, రాణి పాల్గొన్నారు.

గోనెపూడిలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో వైసిపి భూస్థాపితమైందని, ఇప్పట్లో కోలుకునే పరిస్థితి లేదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని గోనెపూడి గ్రామంలో శుక్రవారం పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ దంపతులకు గ్రామ టిడిపి నాయకులు స్వాగతం పలికారు. గ్రామంలో పర్యటించి గ్రామంలో నెల కొన్న సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో నిర్వహించిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాలో నగదు వేయడంతో తల్లులు ఆనందంగా ఉన్నారన్నారు. ఈనెల 20న అన్నదాత సఖీభవ, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ ఉచిత ప్రయాణ హామీని అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కడియాల తాండవ కృష్ణ, వాసిరెడ్డిరవి, గుత్తా అంకమ్మ చౌదరి గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చదవాడ అరవిందబాబు



పర్యావరణమే మానవాళికి జీవనాధారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలనీ, మానవాళి మనుగడకు పర్యావరణం ముఖ్యమని ప్రతి కుటుంబం తమ చుట్టుపక్కల పరిసరాలలో మొక్కల పెంపకం చేపట్టాలని ఏఎంరెడ్డి స్మారక కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి సూచించారు. శనివారం నరసరావుపేట మండలంలోని ఏఎంరెడ్డి ఫార్మసీ (అటానామస్) ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బి-ఫార్మసీ, ఫార్మా-డి విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్లు మనకి విధాలుగా ఉపయోగపడుతున్నాయనీ, ప్రాణ వాయువును అందిస్తాయని పేర్కొన్నారు. అలాంటి చెట్లని నరికివేసి, పర్యావరణానికి వివిధ జీవుల జీవనానికి హాని కలిగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే వేసవికాలంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. పర్యావరణ అభివృద్ధికి అందరం కలసికట్టుగా చేయూత ఇవ్వాలని పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ అనుకూలతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవ్ భూషణరావు పాల్గొన్నారు.



భిన్న రంగాల్లో ఆద్య ప్రతిభ

తల్లిదండ్రులు ప్రోత్సాహంతో అవార్డులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

చదువుతో బాటు భిన్నరంగాల్లో ప్రతిభ కన పరిచి పలువురుకి స్ఫూర్తిగా నిలుస్తుంది ఆ బాలిక. మాచర్ల పట్టణానికి చెందిన ఆవుల వెంకట కేదర ఆద్య చదువుతో పాటు గానం, నృత్యం, చదరంగం రంగాల్లో ప్రతిభ చూపుతుంది. చదువే జీవితమని.. చదవు ద్వారానే మంచి భవిష్యత్తు వుంటుందని భావిస్తున్నారు నేటి తల్లిదండ్రులు. అందుకు తగ్గట్టుగానే తమ పిల్లలను చదివించుకుంటున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్కూల్, సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు ట్యూషన్ల లో గంపెడు పుస్తకాలతో విద్యార్థులు కుస్తీ పడుతున్నారు. తొమ్మిదేళ్ల ఆద్య నాల్గవ తరగతి చదువుకుంటూనే గానం, నృత్యం, చదరంగం నేర్చుకుంది. నేర్చుకోవటమే కాకుండా వివిధ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ చూసి మెడల్స్, అవార్డులు సాధించింది. పాడుతా తీయగా పోటీల్లో పాల్గొని బహుమతి సాధించింది. డాన్స్ కాంపిటీషన్, చెస్ పోటీలలో పాల్గొని సత్తాచాటింది. ఇలా భిన్న రంగాల్లో ప్రతిభ చూపుతున్న ఆద్యను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను పలువురు అభినందిస్తున్నారు.

అంగన్వాడీలకు తల్లికి వందనం నిలుపుదల దుర్మార్గం : సిపిఎం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వ ఉద్యోగం పేరుతో అంగన్వాడీలకు తల్లికి వందనం నిలుపుదల చేయటం దుర్మార్గమని సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్ధానం చేసినట్లుగా 'తల్లికి వందనం' నగదును అర్హులైన విద్యార్థులందరికీ తల్లుల ఖాతాల్లో జమ చేయాలని, చిరు ఉద్యోగులైన అంగన్వాడీలను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసేటప్పుడు, ప్రభుత్వ పథకాలు అమలు జరిపేటప్పుడు వారి చేత వెట్టి చాకిరి చేయించుకునేటప్పుడు మాత్రమే అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తున్నారని, నేడు ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో అంగన్వాడీలకి తల్లికి వందనం పథకం వర్తించదని చెప్పడం అన్యాయమని అన్నారు.వారు ప్రభుత్వ ఉద్యోగులు అయితే కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎందుకు కల్పించడం లేదని, టిఎ, డిఎ, పీఎఫ్ సౌకర్యం ఎందుకు లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షలు, పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటినీ తల్లికి వందనం వర్తింపజేయాలని, ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని, స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని కోరారు. రూ.15 వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2వేలు మినహాయించారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనే. ఇంత వరకు ఫీజురియంబర్స్‌మెంట్ ఎవరికీ ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనంపై కోత విధించడం అన్యాయమని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికీ ఈ పథకం అమలు చేయాలని పెండ్యాలమహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎన్నికల హామీలను కూటమి పభుత్వం అమలు చేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పెదకాకాని సుందరయ్య నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్దాలుగా పెదకాకాని మండల పరిధిలోని సుందరయ్య కాలనీ స్వర్ణపురి కాలనీ, ఎస్టీ కాలనీ ఎన్టీఆర్ కాలనీ వడ్డెర కాలనీ వాసులు ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని అన్నారు. ఏళ్లు గడుస్తున్నా .. ప్రభుత్వాలు మారుతున్నా వారికి ఇంటి పట్టాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అందరికీ ఇళ్ల పట్టాలిస్తామని ఇల్లు లేని వారికి గ్రామాలలో అయితే మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ఇస్తానని వాగ్దానాలు చేసిందని, నేడు అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా వాటి గురించి ఆలోచించడం లేదన్నారు. శివారు కాలనీలో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజి వ్యవస్థ లేక ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని, కాలనీలకు సచివాలయాలు దూరంగా ఉండటంతో సచివాలయ సేవలు వినియోగించుకోలేక పలు పథకాలను ప్రజలు కోల్పోతున్నారని తెలిపారు. రేషన్ కార్డు జారీ విధానంలో అవకతవకలు ఉండటం వల్ల తల్లికి వందనం లాంటి పథకాలు చాలామందికి అందలేదన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ కార్డు జారీలో ఉన్న సాంకేతిక లోపాలను తక్షణమే చచ్చేయాలి అన్నారు. ఎక్కువమంది చిన్నారులు గర్భిణీలు ఉన్న అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయట్లేదు అన్నారు. ఇళ్ల పట్టాల సాధన కోసం ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం అందరం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.బాబురావు, బురదగుంట సాంబయ్య, వెంకటరమణ, ఎం.వెంకాయమ్మ, ఎస్.కె. మస్తానమ్మ, ఎ.నాగేశ్వరరావు, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజి


బస్టాండ్ వద్ద ఎండిపోయిన చింత చెట్టు

మోడు తొలగించకుండా మొండిగా..

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎండిపోయి పడిపోవడానికి సిద్ధంగా చింత ఎప్పుడూ పడిపోతుంది అని ప్రజలు బయాందోళనలో ఉన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో బస్టాండ్ వద్ద రాజస్తాన్ టి స్టాల్ రద్దీ ప్రాంతం ప్రయాణికులు ఎక్కువగా ఉండే ప్రాంతం కావడం ఒకప్పుడు పచ్చగా ఉన్నపుడు పది మంది కి నీడ నిచ్చిన చింత చెట్టు ఇప్పుడు ఎండిపోయి అది ఎప్పుడూ పడిపోతుంది అని భయాందోళనలో ఉన్నారు. చెట్టు కింద పండ్ల కొట్టు, బడ్డీ కొట్టు,టి స్టాల్ ఉన్నాయి వాటి వద్దకు వెళ్లి నప్పుడు కొమ్మలు కూడా పడినా సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో పంచాయతీ, ఆర్ అండ్‌బి అధికారులను స్థానికులను కోరినా తీస్తామంటున్నారే గాని చర్యలు మాత్రం చేపట్టడం లేదు. కాబట్టి అధికారులు ఎండిపోయిన చింత చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

ఐఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ ఎస్‌ఆర్‌ఎం ఫస్ట్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



దేశంలోని ఉన్నత విద్యా సంస్థలు ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఐఐఆర్‌ఎఫ్) 2025లో ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ అగ్రస్థానంలో నిలిచింది న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్సిటీ కేటగిరీలో ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీకి ప్రథమ స్థానం లభించింది. బోధన, పరిశోధన, పరిశ్రమల ఏకీకరణ, ప్లేస్‌మెంట్స్‌లో ప్రగతి, భవిష్యత్తు దిశానిర్దేశం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఐఐఆర్‌ఎఫ్ సంస్థ దేశంలోని యూనివర్సిటీలు, పరిశోధన సంస్థలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలకు ఏటా వివిధ కేటగిరీల్లో ర్యాంకులను ప్రకటిస్తుంది. ఇందులో భాగంగా 2025 సంవత్సరానికి గాను ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీకి జాతీయ సౌత్ జోన్ రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును కేటాయించింది బెస్ట్ న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్సిటీగా ఏపీ ఎస్‌ఆర్‌ఎమ్ యూనివర్సిటీని జాబితాలో పొందుపరిచింది.

పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఈ నెల 10 నుండి పెదనందిపాడులో పొగాకు కొనుగోలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా, వెంటనే పొగాకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోళ్లు ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నెల 10 నుండి 7 కేంద్రాలలో పొగాకు కొనుగోలు ప్రారంభిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. పొగాకు కొనే నాధుడు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇటీవల బాపట్ల జిల్లాలో ఇద్దరు, గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పుసులూరు గ్రామ వాసి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. మూడేళ్లుగా మంచి దిగుబడి, ధర రావడంతో గతంలో చేసిన అప్పులు తీర్చుకునే ఉద్దేశ్యంతో ఈ ఏడాది ఎక్కువ మంది సన్న చిన్నకారు రైతులు నల్ల బర్లీ, తెల్ల బర్లీ పొగాకును మండలంలో ఆరు వేల ఎకరాలలో పండించారని అన్నారు. సీజన్ మొదట్లో పొగాకు కొనుగోలు చేసే అనేక కంపెనీల ప్రతినిధులు గ్రామాలలో తిరిగి రైతులకు హామీ ఇచ్చి పొగాకు పండించమని, మంచి రేటు వస్తుందని, కొంతమందికి బాండ్లు ఇచ్చారని అన్నారు. పంట ఇంటికి వచ్చే సమయానికి కనిపించకుండా పోయారని అన్నారు. రోజులు గడిచే కొద్దీ పొగాకు రంగు మారుతుందని, పొగాకును నిల్వ చేసుకునే పరిస్థితులు లేక రైతులు దిగాలు పడ్డారని అన్నారు. కొద్ది మంది రైతుల వద్ద పొగాకు కొనుగోలు చేసిన కంపెనీల వారు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. మంత్రి చెప్పిన విధంగా వెంటనే పెదనంది పాడులో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభించి కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

విద్యుత్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-తెనాలిరూరల్


ముఠా కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్

విద్యుత్ మీటర్ల మార్పిడి, ఇంటి పన్నుల బాదుడును ఐక్యంగా అడ్డుకోవాలని ముఠా కార్మికులకు సిపిఎం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా శనివారం అగ్రికల్చర్ మార్కెట్ కమిటి, సివిల్ సప్లయ్స్ ముఠా కార్మికులతో సమావేశం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్లు 2022 తెచ్చి విద్యుత్ రంగంలో ప్రైవేటు సంస్థల తలుపులు బార్ల తెరిచినట్లు అయ్యిందన్నారు. ఈ బిల్లు ద్వారా విదేశీ పెట్టుబడిదారులకు అవకాశం కల్పించారని చెప్పారు. భారతదేశంలో విద్యుత్ ఉత్పాదక సామర్థ్యం 4.60 లక్షల మెగావాట్లు ఉందని, 2030 నాటికి 5 లక్షల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించినట్లు చెప్పారు. పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం (ఆర్‌డిఎస్‌-ఎస్) పేరుతో ప్రభుత్వ, ప్రైవేటు విద్యుత్ సంస్థలకు పోటీ పెట్టి స్మార్ట్ మీటర్లు పేరుతో సామాన్యుల నెత్తిన భారం వేస్తున్నారని చెప్పారు. ఒక్కొక్క మీటరు రూ. 10 వేల రూపాయలు పెట్టి కొనగలిగే శక్తి సామాన్యులకు ఉందా అని ప్రశ్నించారు. వాయిదాల పద్దతిలో ప్రతినెలా విద్యుత్ బిల్లులతోపాటు స్మార్ట్ మీటర్ల ఖరీదు చెల్లించాలని చెప్పారు. విద్యుత్ కొనుగోలు, విద్యుత్ పరికరాలు కొనుగోలులో వేలకోట్ల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి సామాన్యుల పొట్టకొట్టే ఈ విద్యుత్ సంస్కరణలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి.బాబురావు డి.వీరయ్య, పి.యోహాను, జి.నరసింహారావు, జి కమలాకరరావు, జి.శివయ్య, కె.ఏలియా, ఎం.సుశీల రావు, సిహెచ్.వీరాంజనేయులు, జె.బంగారుబాబు, కె.సుధాకర్, పోతురాజు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతన పరీక్షలో టాపర్‌గా తుమ్మలపాలెం విద్యార్థిని

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన జాతీయ ఉపకార వేతనా పరీక్ష (ఎన్‌ఎంఎంఎస్) ఫలితాల లో ప్రత్తిపాడు మండల టాపర్‌గా మామిడి హేమ 8వ తరగతి క్లాస్ తుమ్మల పాలెం పాఠశాల నుంచి (ఎన్‌ఎంఎంఎస్)లో టపర్‌గా రావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కంటి ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

29న రత్నాలచెరువులో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల 29వ తేదీన మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎన్.సాయిప్రసాద్ తెలిపారు. శనివారం ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. సమావేశంలో పలు నిర్ణయాలు చేసినట్లుగా తెలిపారు. ఈనెల 29వ తేదీన మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో అన్ని రంగాల వైద్యులు పాల్గొని ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జులై ఒకటవ తేదీన డాక్టర్స్ డే కార్యక్రమాన్ని మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కార్యదర్శి ఎ.జయరాజు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎస్.బాలకృష్ణ, వివి ప్రసాద్, ఎం.రవి, పి.బాలకృష్ణ, బి.సుందరరెడ్డి, డి.నాగమణి, పి.ఐజాక్, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న దాతలు

నిర్మల ఫార్మసీ కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో "రక్తదానం చేయండి... మరొకరికి ప్రాణదాతలు కండి" అనే థీమ్‌తో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆల్ ఇండియా బాడీ అండ్ ఆర్గన్ డొనర్స్ అసోసియేషన్ భాగస్వామ్యంతో గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ ద్వారా నిర్వహించారు. కార్యక్రమాన్నికి అఖిలభారత శరీర మరియు అవయవ దాతల సంఘ చైర్ పర్సన్ డాక్టర్ గుడూరు సీతామహాలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రక్తదానానికి నమోదు అయిన విద్యార్థులను అభినందిస్తూ, ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని మెచ్చుకున్నారు. అలాగే రక్తదానం యొక్క అవసరం, ప్రాముఖ్యత గురించి వివరించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు శిబిరాన్ని ప్రారంభించారు. 97 మంది విద్యార్థులు వారి పేరులను నమోదు చేసుకోగా వారిలో అర్హులైన 51 మంది విద్యార్థుల నుండి రక్తాన్ని సేకరించటం మరియు వారిలో 30 మంది బాలికలు కావటం ఈ రక్తదాన శిబిరానికి ప్రత్యేకతను చేకూర్చుకున్నది. మొత్తం 51 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఎన్ఎస్ఎస్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ వి.జోజిబాబు తెలియజేశారు. డాక్టర్ జి.శివరామకృష్ణ, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ బి. వంశీ కుమార్ , మెడికల్ ఆఫీసర్, కొండవీటి నర్మద, గుంటూరు జిల్లా కార్యదర్శి, జె.వీరస్వామి, ఎన్.శివ శంకర్‌రావు హాజరయ్యారు. రక్త దానం చేసినవారిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి అభినందించారు.

తల్లికి వందనంపై వైసిపి విమర్శలు తగవు : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

తల్లికివందనంపై వైసిపి విమర్శలు వారి రాజకీయ దివాళా కోరుతనానికి నిదర్శనమని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకే రోజు 67.27లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10,091 కోట్లు జమ చేయడం దేశ చరిత్ర అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు గౌరవం, విద్యావ్యవస్థకు బలం, సామాజిక సంక్షేమానికి పట్టం కట్టే ప్రయత్నం చేస్తోం దన్నారు. నిజానికి తల్లికి వందనం పథకం అర్హత ప్రమాణాలు గతంలో వైసిపి ప్రభుత్వం నిర్దేశించినవే అన్న జీవీ కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా పెంచి, అర్హులైన ప్రతి విద్యార్థి తల్లికి ఈ పథకం ప్రయోజనం అందేలా చేసిందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లికి రూ.15వేలు అందిస్తూ, విద్యను ప్రోత్సహిస్తూ, స్త్రీ శక్తిని గౌరవిస్తోందని తెలిపారు.



అవార్డు అందుకుంటున్న సాధు నరసింహారెడ్డి

జిఎస్‌టి కమిషనర్ నరసింహారెడ్డికి 'కార్ల్ లాండ్‌స్టీనర్' అవార్డు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

తలాసీమియా రోగుల కోసం 2023, 2024 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 50కి పైగా కేంద్రాల్లో భారీ రక్తదాన శిబిరాలు నిర్వహించిన సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డికి భారత రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిష్టాత్మకమైన 'కార్ల్ లాండ్‌స్టీనర్' అవార్డు అందచేసింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా శనివారం గుంటూరు నగరం పాలెంలోని భారతీయ విద్యా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కస్టమ్స్, జిఎస్‌టి కమిషనర్ సాధు నరసింహారెడ్డికి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ 'కార్ల్ లాండ్ స్టీనర్' అవార్డు ప్రదానం చేశారు. సమాజం పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనంగా ఈ అవార్డు ఆయనకు అందచేసినట్లు రెడ్ క్రాస్ సంస్థ తెలిపింది. కమిషనర్ నరసింహారెడ్డి తమ సిబ్బంది ద్వారా రాష్ట్రమంతటా నెలకొల్పిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాల్లో 2023లో 1440 యూనిట్లు 2024లో 4100 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఆ కృషికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆయనకు గుర్తింపు కల్పించాయి. తలాసీమియా రోగుల కోసం రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంచడంలో కూడా ఆయన క్రియాశీలంగా వ్యవహరించారు. రక్తదానం, సామాజిక సేవల్లో నరసింహారెడ్డి చేసిన అసాధారణ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఆయన అందుకున్నారు.

యువతకు ఆదర్శం చేగువేరా

ప్రజాశక్తి - పొన్నూరు

ప్రపంచంలో సకల మానవాళికి కూడు గుడ్డ నీడ కలిగిన సమ సమాజ స్థాపన కోసం క్యూబా దేశ విముక్తి కోసం పోరాడి నేలకొరిగిన ప్రపంచ విప్లవ వీరుడు చేగువేరా అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి అరేటి రామారావు అన్నారు. పొన్నూరులో చేగువేరా జయంతి కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీను అధ్యక్ష వహించగా ఆరేటి మాట్లాడుతూ చేగువేరా 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించారని వైద్య విద్యను అభ్యసించినపటికీ పేదరికం, అన్యాయాన్ని చూసి విప్లవ మార్గం ఎంచుకున్నారన్నారు. నేడు సమాజంలో చూస్తున్న అనేక అన్యాయాలను చేగువేరా పోరా టం మార్గంలోనే పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొ న్నారు. తకార్యక్రమంలో దిలీప్, బాడేసా, దేవా, పి.శ్రీను, ఏ.ఐ. ఎస్.ఎఫ్. పొన్నూరు పట్టణ కార్యదర్శి నిమ్మకాయల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కొత్త యాప్‌లతో శ్రమ దోపిడీకి గురవుతున్న ఆర్పీలు

కాగితాలల్లో పేరుకి రూ. 8వేలు .. వచ్చేది రూ.3, 4 వేలు మాత్రమే

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నెలంతా నిత్యం ఉదయము, సాయత్రం డ్వాక్రా గ్రూపు మహిళలను వారి సమయాన్ని బట్టి ఒక చోట సమావేశ పరచి పోదుపు, బ్యాంక్‌లోన్లు వాటి ఉపయోగించే విధానాలు చెప్పటం, వారితో గ్రూప్ ఫోటోలు దిగి వాటిని సరైన సమయంలో సిఎంఎంలకు పంపి వారిచేత అప్లోడ్ చేయించి వాటికి వారు ఒకే అంటేనే ఆరోజు కేవలం రూ. 250 లేదా 300లకు అర్హత వచ్చినట్లు అవుతుందని ఆర్పి (రిసోర్స్ పర్సన్లు) అంటున్నారు. నెలంతా కష్టపడితే, అన్ని సక్రమంగా ఉంటే ఇచ్చేది గౌరవ వేతనంగా రూ.8 వేలు మాత్రమేనంటున్నారు. ఆర్పీల గౌరవవేతనాలు పెరిగిన నిత్యావసర ధరలకు తగినట్లుగా లేకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చితికి ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. స్థానికంగా రోజుకు సుమారుగా 3,4 కి.మీ. కాలినడకన తిరగాల్సి వస్తున్నా అదనపు అలావెన్సులు కూడా లేక అరకొరగా వచ్చే గౌరవ వేతనంలోనే జీవిస్తున్నారు. పట్టణంలో మొత్తం సుమారు 65 (52 మంది గుర్తింపు పొందిన వారు, మరో 13 మంది వేతనాలు వస్తాయని ఆశతో గుర్తింపులేని వారు పనులు చేస్తున్నారు) మంది దాకా ఆర్పీలున్నారు. ఒకొక్కరికి సుమారుగా 25, 30 మహిళ (ఒక్కొక్క గ్రూపుకి 10మంది మహిళ సభ్యులు ఉంటారు) గ్రూపులు న్నాయి. పట్టణంలో మొత్తం సుమారుగా 2000 నుంచి 2100 దాకా (వీటిల్లో సుమారుగా 50 గ్రూపులు డెడ్ అయివున్నా యంటున్నారు) గ్రూపులు ఉన్నాయని అధికారిక లెక్కలు చెప్తున్నాయి. పోయిన ఆర్థిక సంవత్సరానికి అంటే 2024 నుంచి 2025 మార్చి వరకు గాను రూ.17 కోట్లకు బ్యాంక్ లింక్ (టార్గెట్ అంటారు) ఉందనీ, దానికిగాను రూ.20 కోట్లను పూర్తి చేశామని మెప్మా అధికారులు తెలువుతున్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి 2026 మార్చి మేరకు 30 కోట్లు బకెన్ లింక్ గా ఉందన్నారు. ప్రస్తుతం వరకు రూ. 5 కోట్ల వరకు మహిళలు బ్యాంక్‌లోన్లు ద్వారా బ్యాంక్ లింకులు జరిపామన్నారు. 2000 గ్రూపులు సక్రమంగా నడుస్తున్నా యన్నారు. ప్రభుత్వం కొత్తగా ఎస్.హెచ్. (సమగ్ర సమా చార) ప్రొఫైల్ అనే కొత్త యాపును తీసుకు రాబోతుందనీ, దానిలో ప్రతి డ్వాక్రా గ్రూప్ సభ్యురాలు పూర్తి సమాచారం పొందుపరచాల్సి ఉంటుందని అంటున్నారు. ఈయాప్ వల్ల అక్రమాలకు తావు ఉండదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యాప్‌ని రూపొందించిందన్నారు. ఇంతటి కృషి చేస్తున్న ఆర్పి.లకు గౌరవ వేతనాలు పెంచలేదని, చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్నామంటున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికా రులు స్పందించి గౌరవ వేతనాలను రూ. 15 వేలు చేస్తే కుటుంబ పోషణకు ఇబ్బంది ఉండదని చెబుతున్నారు.

యోగాంధ్రాను విజయవంతం చేయండి


ఈపూరు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో, సిబ్బంది


చిలకలూరిపేట ప్రాథమిక పాఠశాలలో..

ప్రజాశక్తి - క్రోసూరు

యోగాసనాలు క్రమ పద్ధతిలో చేస్తే మన ఆరోగ్యం మెరుగుపడుతుందని, రోజు యోగా చేస్తే మానసిక ఒత్తిడి దూరం అవుతుందని క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సిరి చందన తెలిపారు. శనివారం ఉదయం యోగా ఆంధ్ర మాసోత్సవాల్లో మాక్ డ్రిల్‌లో భాగంగా పల్నాడు జిల్లా క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగా ట్రయల్‌రన్ కార్యక్రమం నిర్వహించారు. యోగా శిక్షకురాలుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రజిని వ్యవహరించారు. సిరిచందన మాట్లాడుతూ రోజు యోగా చేయడం వలన సంతోషంగా ఆరోగ్యంగా ఉంటూ ఆసుపత్రికి వెళ్లే పని తగ్గుతుందన్నారు ప్రతి ఒక్కరూ యోగాంధ్రా కార్యక్రమంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ నెల 21వ తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాల్లో తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు, పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.రవి ఆదేశానుసారం ఈనెల 18వ తేదీన అమరావతిలో బుద్ధుడి విగ్రహం వద్ద జరిగే యోగ ఆంధ్ర కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందరూ విధిగా కచ్చితంగా హాజరు కావాల్సిందిగా ఆమె కోరారు. ఆరోగ్య విస్తరణ అధికారి శిఖాశాంసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దిన చర్యలలో యోగాసాధన చేసుకోవాలన్నారు ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శారీరక శ్రమ అధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా మన్నారు. ఒత్తిడిని యోగసాధన ద్వారా అధిగమించవచ్చు నని, యోగాసాధన శరీరానికి నూతనశక్తిని ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఏడో వార్డు పరిధిలో ఉన్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉదయం "మాక్ యోగడే" నిర్వ హించడం జరిగిందని ఆ స్కూల్ ప్రధానోపాధ్యాలు ఉసా సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు యోగా విశిష్టత, యోగాసనాలు గురించి వివరించామని పేర్కొన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలు విద్యార్థులతో యోగాసనాలు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో 7వ వార్డు సచివాలయ సిబ్బంది, సాగర్ సురేష్ బాబు. అనిత.విజయ్, ఆశా సలోమి, మాధవి, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈపూరులో

జీవితంలో యోగాను ప్రతిరోజు దినచర్యగా నిర్వహిస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ఎంపీడీవో కె ప్రభాకరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో, వివిధ శాఖల సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా జీవ క్రియ సక్రమంగా పనిచేస్తుందన్నారు. యోగాతో అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు.

వృద్ధులకు అన్నదానం



ప్రజాశక్తి - తెనాలి

అసమానతలు లేని సమాజం కోసం సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు గ్రేస్ ఫౌండేషన్స్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలేం రాజు అన్నారు. ఆయన పుట్టినరోజు సంద ర్భంగా శనివారం బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగా చారి మాట్లాడుతూ తను జీవిస్తూ ఇతరులకు చేయూత నివ్వడం నేటి సమాజంలో అనివార్యమని, అలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న షాలెం రాజు అభినందనీయు లన్నారు. అనంతరం చెంచుపేట గ్రేస్ ఫౌండేషన్ కార్యాలయంలో డాక్టర్ షాలేంరాజు జన్మదిన వేడుకలను స్నేహితులు, అభిమానులు నిర్వహించారు. షాలేం రాజు మాట్లాడుతూ సంస్థ తరపున వేమూరు, తెనాలి నియోజక వర్గాల పరిధిలోని గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్, గొట్టిపాటి భాను గంగాధర్, న్యాయవాదులు ఇందుపల్లి రాజారాం, సుద్ధపల్లి మురళీధర్, సౌపాటి శ్రీనివాసరావు, కొండముది రమేష్, అత్తోట రమేష్, బి జె ఆర్ కమిటీ తెనాలి అధ్యక్షులు మేకల సురేష్, ఆశ్రమం మేనేజర్ వై కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తల్లులు

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - మాచర్ల

ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంత మంది పిల్లల కు తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతా ల్లో నగదు జమ చేయటం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాల్లో కీలక పథకం "తల్లికి వందనం" అమలు చేయడంతో ముగ్గురు బిడ్డలున్న వారికి సైతం నగదు ఖాతాలో జమ కావడంతో కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎంపి లావు శ్రీ కష్ణ దేవరాయలు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చిత్ర పటాలకు మాచర్ల పట్టణంలోని 8వ వార్డులోని తల్లిదండ్రులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, హనుమంతురావు, గెలిపోగు మరియదాస్, వంకాయల పాటి రాజీవ్‌కుమార్, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ప్రగడ రాజమోహన్‌రావు సంతాప సభ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రజానాట్యమండలి, జనవిజ్ఞాన వేదిక చిలకలూరిపేట శాఖ, గాయనీగాయకులు, కళారంగ ప్రముఖుల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు కళానిలయం వ్యవస్థాపకులు ప్రగడ రాజమోహన్రావు సంతాపసభను ఏర్పాటు చేశారు. స్థానిక ఆర్‌వి ఎస్‌సివిఎస్ హైస్కూల్ ఎదురుగాఉన్న శ్రీ కుసుమ హరినాధ మందిరంలో కార్యక్రమం ఉంటుందనీ, కళాకారులు కళాభిమానులు, పాల్గొనాలని ప్రజానాట్యమండలి, జెవివి నాయకులు పేర్కొన్నారు.



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న శ్రీనివాసరావు, ఇతరులు

ఆర్‌బిఐ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా అమలవుతున్న పథకాలు, లోన్లు, సబ్సిడీ బ్యాంక్ అకౌంట్స్ అమలు తీరుపై గిరిజన గ్రామీణ, విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించడం స్వచ్ఛంద సంస్థలపై బాధ్యత ఎంతగానో ఉన్నదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావు అన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ అండ్ ట్రైబల్ డెవలప్మెంట్ సోషల్ సర్వీస్ సొసైటీ(ఏ ఐ ఆర్ టి డి ఎస్), సమీకత గ్రామీణ గిరిజనాభివద్ధి సేవా సంస్థ (ఆర్టిడ్స్) సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సమావేశ మందిరంలో గ్రామీణ, గిరిజన విద్యార్థులకు, యువతకు 'డిపాజిటర్స్ ఎడ్యుకేషన్'పై జిల్లాస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. రిసోర్స్ పర్సన్, కౌన్సిలర్ ఆర్ఎస్ శంకర్రావు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ పథకాలు, పొదుపు ఖాతాలు, బ్యాంక్ అకౌంట్స్ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎర్రు సాంబశివరావు మాట్లాడుతూ ఏ బ్యాంకులో అకౌంట్ ఉన్నా వారికి తప్పనిసరిగా జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన, సురక్ష బీమా వంటి పథకాలు పొందవచ్చునని చెప్పారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఏఐఆర్టిడిఎస్ అధ్యక్షులు పి విజయలక్ష్మి, కోఆర్డినేటర్ షేక్ హుస్సేన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్‌లో శనివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించడానికి అవగాహన కార్యక్రమం, ర్యాలీ జరిగింది. మంగళగిరి "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండ.. కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం!" అనే ప్రపంచ థీమ్ కింద అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో ప్రొఫెసర్ అహంతెం శాంతా సింగ్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, అవగాహన పట్ల సంస్థ యొక్క నిబద్ధతను వివరించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. రక్తదానం క్రమం తప్పకుండా చేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణాలు కాపాడడంలో దాని యొక్క ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కమ్ డీన్ అకడమిక్ డాక్టర్ (ప్రొఫెసర్) శ్రీమంత కుమార్ దాస్, ఎయిమ్స్ మంగళగిరి ఐపిడి బ్లాక్ నుండి ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ (డాక్టర్) దేసు రామ మోహన్, ఫ్యాకల్టీ సభ్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య సంరక్షణ కార్మికులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న ఎయిమ్స్ డాక్టర్లు, సిబ్బంది



రక్తదాలను అభినందిస్తున్న ప్రభుత్వాస్పత్రి బృందం

రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

ప్రజాశక్తి - తెనాలి

రక్తదానం మరొకరికి ప్రాణదానం అని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పట్టణానికి చెందిన సత్యం శివం సుందరం స్వచ్ఛంద సేవా సంస్థ బృందం ఐదు యూనిట్లు, సిరి మహిళా సాధికారత బృందం రెండు యూనిట్లు, కుమార్ పంప్స్ అండ్ మోటార్స్ ఉద్యోగులు 15 యూనిట్లు రక్తదానం చేసినట్లు డాక్టర్ సౌభాగ్యవాణి తెలిపారు. కార్యక్రమంలో కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు తన్నీరు శివశంకరరావు, వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

చదివే ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం వర్తిస్తుంది

ప్రజాశక్తి - దుగ్గిరాల

తల్లికి వందనం పథకం కుటుంబంలో చదివే పిల్లలందరికీ వర్తిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు అన్నారు. స్థానిక రైలు పేటలోని అన్న క్యాంటీన్ వద్ద శనివారం పథకంలో లబ్ధి పొందిన పిల్లల చేత కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం పథకం పాఠశాలల ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈనెల చివరిలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలో నగదు జమ, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తారని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వల్లూరు నరసింహారావు మాట్లాడుతూ పేద సామాన్య కుటుంబాలకు చెందిన వారు కూడా తమ కుటుంబంలో ఉన్న పిల్లలందరినీ చదివించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె శ్రీనివాస్ పర్వతనేని హర్ష పఠాన్ జున్ను ఖాన్ పసుపులేటి రవి, ఎ.శ్రీనివాస్, వాసిరెడ్డి, వినోద్, కొంగర జోగేంద్ర ప్రసాద్, బొజ్జ బాలు తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న చిన్నారులు


రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న మహిళలు

రాజధాని రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని మహిళలపై విషం చిమ్మేలా ప్రచారం చేస్తున్న మీడియాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజధాని రైతులు, మహిళలు, రైతు కూలీలు రాజధానిలో శనివారం రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు చేశారు. రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. మందడంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.


రాజధాని పునర్నిర్మాణ పనులు వేగంగా జరగాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణ అభివఅద్ధి పనులు వేగంగా జరగాలని నవ్యాంధ్ర చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేశ్వరరెడ్డి కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతిలో కృష్ణానది ఒడ్డున ట్యాంకు బండ్ ఏర్పాటు చేసి తెలుగు జాతి మహనీయులు, స్వాతంత్ర సమరయోధులు, అభ్యుదయ మహాకవి శ్రీశ్రీ తదితరుల విగ్రహాలను, అమర గాయకులు ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అమరావతి శాశ్వతంగా రాజధాని వేరెవరో వచ్చిన మార్చకుండా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో చట్టం, గజిట్ నోటిఫికేషన్ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని వెంకటేష్ రెడ్డి కోరారు. సమావేశంలో నవ్యాంధ్ర చైతన్య వేదిక మహిళా నాయకులు పాల్గొన్నారు.


బాధితుడికి చెక్కు అందజేస్తున్న టిడిపి నాయకులు

ఇద్దరికి సిఎం సహాయ నిధి చెక్కులు

ప్రజాశక్తి - తాడేపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీ చెక్కులను శనివారం బాధితలకు అందజేశారు. తాడేపల్లి పట్టణం 4వ వార్డుకు చెందిన గుంజి నాగేశ్వరరావు గుంటూరులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 5,00,000 లక్షలు మంజూరు చేయించారు. శనివారం ఆసుపత్రికి వెళ్లి రూ.5 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) చెక్కును అందజేశారు. తాడేపల్లి 6వ వార్డుకు చెందిన గిద్దలూరి అజయ్ కుమార్ రూ. లక్ష ఎల్‌వోసీ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోయగూర మహాలక్ష్మి, అన్నెం కుసుమ, పత్తిరిపల్లి కృష్ణవేణి, కళ్యాణి, కొర్రపాటి విజయ్, తాడిబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - తాడేపల్లి



రోడ్డుపై మద్యం సేవించి వాహనాలు నడిపినా, హెల్మెట్ ధరించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణరాజు వాహనదారులను హెచ్చరించారు. శనివారం సాయంత్రం తాడేపల్లి వారధి సమీపంలో జాతీయ రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించిన వారి వాహనాలను స్టేషన్‌కు తరలించారు. ద్విచక్ర వాహనాల రికార్డులను పరిశీలించారు. వానానికి సంబంధించి రికార్డులు సరిగ్గా లేకపోయినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాడేపల్లి ఎస్ఐ ఎస్.కె.ఖాజావలి, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేంద్ర

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక వెంగళరావునగర్, నంబూరు, వెనిగండ్ల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో పెదకాకాని గ్రామంలో కోటీ 25లక్షల రూపాయలుతో జల జీవన్ మిషన్ నిధులతో పెదకాకాని గ్రామంలోని వెంగళరావు నగర్, ఎన్టీఆర్ కాలనీ, స్వర్ణపురి కాలనీలకు కలిపి వెంగళరావు నగర్‌లో మంచినీటి ట్యాంక్ మరియు పైపుల నిర్మాణమునకు శంకుస్థాపన చేసామన్నారు. నంబూరు గ్రామంలో 15 లక్షలు రూపాయలు మండల ప్రజా పరిషత్ నిధులుతో నంబూరు సెంటర్ నుంచి గంగమ్మ గుడి వరకురోడ్డు, కాల్వలకు శంకుస్థాపన చేశారు. వెనిగండ్ల గ్రామంలో 52 లక్షల రూపాయలుతో జల జీవన్ మిషన్ నిధులతో వెనిగండ్ల గ్రామం మైత్రి కళ్యాణ మండపం దగ్గర మంచినీటి ట్యాంక్, పైపుల నిర్మాణం, మోటారు, పైపు లైన్ నిర్మాణం, తదితరు పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకృష్ణ, తహశీల్దార్ పి.కృష్ణ, ఎండిఓ ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల


దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

సిమెంట్ ఫ్యాక్టరీ తల్లులు సంగతేంటి..

ప్రజాశక్తి - తాడేపల్లి

తల్లికి వందనం పథకం కింద టిడిపి ప్రభుత్వం తల్లులు ఖాతాలో నగదు జమ అవ్వటం పట్ల సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల బిడ్డల తల్లులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యను పరిష్కరించి, కార్మికుల ఖాతాల్లో కూడా డబ్బులు పడే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను దీక్ష శిబిరంలో కూర్చున్న తల్లులు కోరారు. కార్మికులు చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 193వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో మొలక శారద, దామవరపు సువర్ణకుమారి, దేరంగుల రమణమ్మ, వుదయగిరి రమణ, కందుకూరి హగ్గయ్యలు కూర్చున్నారు. దీక్షలను ఐయఫ్‌టీయూ (న్యూ) నాయకులు కూరపాటి. కోటేశ్వరరావు ప్రారంభించారు. కె.స్టీవెన్, ఎం.ఆశీర్వాదం, షైక్ బాషా, దేవరాజు, తుపాకుల నాగేశ్వరరావు, ఎం.గురవయ్య, వైసాంబశివరావు, షేక్ ఆరిఫ్, రహంతుల్లా, బి.సూర్యప్రకాశ రావు, మహిళలు పాల్గొన్నారు.


కృత్రిమ కాళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

కొనసాగుతున్న రోటరీ కృత్రిమ కాళ్ల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రోటరీ కఅత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరంలో 2వ రోజు 35 మండి దివ్యాంగులకు 'ప్రభా ఫుట్' కృత్రిమ కాళ్ళను అమర్చారు. మంగళగిరి విటిజెఎం, ఐవిటిఆర్ డిగ్రీ కాలేజీ ఆడిటోరియంలో శనివారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులకు, కోల్పోయిన కాలి కొలతల అనుగుణంగా కృత్రిమ కాళ్ళను రూపొందించి అమర్చి పంపిణీ చేశారు. వారికి ఈ కాళ్ళను ఉపయోగించి నవడం, మెట్లు ఎక్కడం, కాలు ముడుచుకొని కూర్చోవడం వంటివి నేర్పించి తర్ఫీదు ఇచ్చారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి అందె మురలి మోహన రావు, ప్రాజెక్టు ఛైర్మన్ అనిల్ చక్రవర్తి, క్లబ్ డైరెక్టర్లు పారేపల్లి నిరంజన్ గుప్త, వడ్లమూడి శ్రీనివాసరావు, చనుమోలు గోపాల్, రాజశేఖర్, అందే రేవంత్ కుమార్, మాయకుంట క్రాంతి కుమార్, మునగపాటి నాగరాజన్, తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 29 మందికి



వసీమాను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నీట్‌లో ఆలిండియా 80 ర్యాంకు సాధించిన షేక్ వసిమా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం చిన్న తురకపాలెం గ్రామంలో షేక్ సాప సుభాని, సకిన దంపతుల కుమార్తె వసీమా నీట్ ఎగ్జామ్ లో ఈడబ్ల్యూఎస్ కోటాలో ఆల్ ఇండియా 80 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం విద్యార్థిని వసీమాను ఆమె నివాసంలో ఘనంగా సత్కరించారు. ఆలిండియా లెవెల్ నీట్ ఎగ్జామ్స్‌లో 80 ర్యాంకు సాధించి పల్నాడు జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పీజీ, సూపర్ స్పెషాలిటీ విద్యను చదివించాలని విద్యార్థిని కుటుంబ సభ్యులకు సూచించారు. విద్యార్థిని కుటుంబంలో మొత్తం 8 మంది వైద్యులు ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



ర్యాంకర్లతో ఏజిఎం దుర్గాప్రసాద్, డీన్‌లు

నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుంటూరు

నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాదించారని సంస్థ అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ తెలిపారు. ర్యాంకర్లను శనివారం గుంటూరులో ర్యాంకర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జోన్ నుండి అన్ని కేటగిరీలలో కలిపి ఎం.అరవింద్ 13వ ర్యాంకు, జె.శ్రీకీర్తన 109వ ర్యాంకు, ఎం.రోహన్ 133వ ర్యాంకు, షేక్.నిహాల్ పర్వీజ్ 180వ ర్యాంకు, జి.లక్ష్మి దివ్యశ్రీ 187వ ర్యాంకు, సిహెచ్.రీతిక రెడ్డి 296వ ర్యాంకు, కె.సిరివెన్నెల 847వ ర్యాంకు, వి.లిద్య జాస్మిన్‌పాల్ 976వ ర్యాంకు సాధించారన్నారు. అంతేకాకుండా ఐదువేలలోపు 41 మంది, పది వేలలోపు 83 ర్యాంకులు, 195 మందికిపైగా విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించారని చెప్పారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఎగ్జిక్యూటివ్ ఏజిఎం దుర్గాప్రసాద్, డీన్‌లు కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ఏజిఎం ఎల్‌టిసి శ్రీనివాస్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నీట్‌లో భాష్యం మెడెక్స్ విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

నీట్-2025 ఫలితాలలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. శనివారం ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను భాష్యం మెయిన్ క్యాంపస్‌లో అభినందించారు. ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ వివిధ కేటగిరిలలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు కె. విక్రాంత్ ఆలిండియా 9వ ర్యాంకు, ఎన్.మనస్విని అలిండియా 49వ ర్యాంకు, ఆర్.తరుణ్ కుమార్ అలిండియా 51వ ర్యాంకు, షేక్ వసీమా ఆలిండియా 80వ ర్యాంకు, ఎస్.పి.జడ్సన్ అలిండియా 108వ ర్యాంకు, పి. సంజన ఆలిండియా 182వ ర్యాంకుతో మొత్తం ఆరుగురు విద్యార్థులు ఆలిండియా 200 లోపు ర్యాంకులు సాధించారని అన్నారు. కేవలం ఒక్క బ్రాంచి నుండే 145 మంది విద్యార్థులు ఫ్రీ మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందడం భాష్యంకే గర్వకారణమన్నారు. విద్యార్థులను ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్ అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ





మహాసభలకు హాజరైన ప్రతినిధులు, కార్యదర్శి నివేదిక ప్రశపెడుతున్న యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి

భారాలకు ప్రతిఘటన..
హక్కుల పరిరక్షణ..

కీలకమైన విద్యుత్ రంగంలో ప్రమాదకర విధానాలకు పాలకులు పూనుకున్న నేపథ్యంలో వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యుఇఇయు) పిలుపునిచ్చింది. యూనియన్ రాష్ట్ర మహాసభ గుంటూరులోని బ్రాడీపేటలో జాషువా విజ్ఞాన కేంద్రంలో రెండ్రోజుల మహాసభ శనివారం ప్రారంభం కాగా.. పలు అంశాలపై ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు పాలకులు చేస్తున్న కుట్రలను, వాటిని ప్రతిఘటిస్తూ పలుచోట్ల జరుగుతున్న పోరాటాలు, అనుభవాలను నాయకులు వివరించారు. దీంతోపాటు రాష్ట్రంలోనూ చేపట్టాల్సిన పోరాటాలపై దిశానిర్దేశం చేశారు. విద్యుత్ రంగ పరిరక్షణ ద్వారానే ప్రజలకు భారాలు తప్పడంతోపాటు ఉద్యోగులు, కార్మికుల రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. ప్రజాశక్తి- గుంటూరు



జెండా ఎగురవేస్తున్న డి.వెంకటేశ్వరరావు, కార్యక్రమంలో రాజేంద్రన్ తదితరులు







మహాసభలో మాట్లాడుతున్న తెలంగాణ కార్యదర్శి ఎన్.స్వామి, ఎపి రాష్ట్ర అధ్యక్షులు సూరిబాబు... మృతులకు సంతాపం తెలియచేస్తున్న నాయకులు

సంక్షేమ పథకాలతో వైసిపికి మరణ శాసనం

డిసిఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అభినందన సభలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మొత్తం అమలు చేస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ చెప్పారు. స్థానిక అమరావతి రోడ్‌లో ఒక ఫంక్షన్ హాలులో శనివారం సాయంత్రం డిసిఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అభినందన సభలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తుంటే ఓర్వలేక వైసిపి విమర్శలు చేస్తుందన్నారు. గన్నవరం, గుడివాడ నియోజకవర్గం అబ్జర్వర్‌గా పనిచేసిన వడ్రానం హరిబాబు సముచిత స్థానం లభించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా పెన్షన్ ఇచ్చే రాష్ట్రం మనదేనన్నారు. డీఎస్సీ ఉద్యోగాలను ఇస్తామని చెప్పిన ప్రకారం 16 వేలకి పైగా టీచర్ పోస్టులను విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో ఇలా సంక్షేమం వర్ధిల్లుతుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. కానీ ఇవన్నీ తెలియకుండా జగన్ గారు ఇంట్లో కూర్చుని బటన్ నొక్కితే అభివృద్ధి జరుగుతుందా? బటన్ నొక్కితే రోడ్లు వస్తాయా! బటన్ నొక్కితే డ్రైన్లు బాగు పడతాయా! అని తెలుసుకోవాలన్నారు. అమరావతి ముందుకు వెళుతుంది.. రైల్వే జోన్ వచ్చింది.. ఆగిపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ముందుకు వెళుతుందన్నారు. ఎమ్మెల్యేలు పత్తిపాటి పుల్లారావు, మొహమ్మద్ నశీర్ అహ్మద్, యార్లగడ్డ వెంకట్రావు, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు తులసీ రామచంద్ర ప్రభు, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాస యాదవ్, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, గ్రంథాలయ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మద్దిరాల మ్యాని , డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, వందనా దేవి తదితరులు పాల్గొన్నారు.



డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావును సన్మానిస్తున్న చంద్రశేఖర్, పుల్లారావు తదితరులు



ప్రొఫెసర్ శ్రీనివాసకుమార్‌ను సత్కరిస్తున్న అధ్యాపకులు

డేటాను ఒకే ఫార్మాట్లో సమీకరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

వివిధ వనరుల నుంచి వచ్చిన డేటాను ఒకే ఫార్మాట్లో సమీకరించడానికి ఆన్‌టాలజీలు ఉపయోగపడతాయని ఐఐటీ మద్రాస్‌లోని సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాసకుమార్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'సెకండ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నెట్‌వర్క్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటింగ్' అనే అంశంపై మూడ్రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శనివారం ముగించారు. ప్రొఫెసర్ డాక్టర్ పి.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఏఐ సిస్టమ్‌లు ఒక నిర్దిష్ట పరిసరంలో అర్థం చేసుకోవడం, నిర్ణయం తీసుకోవడం, లేదా సహాయపడే విధంగా రూపొందించడంలో ఆన్‌టాలజీలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. జైపూర్‌లోని ఎంఎన్‌ఐటీ సీఎస్ఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్‌బాబు బత్తుల మాట్లాడుతూ ఏఐ ఆధారిత వ్యవస్థలు బ్యాంకింగ్‌లో వినియోగదారుల ప్రవర్తనలను విశ్లేషించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించగలవన్నారు. కార్యక్రమంలో ఎన్ఐటీ-సిల్‌చార్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సుగన్యదేవి, ఎన్ఐటీ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యూఎస్ఎన్ రాజు, హైదరాబాద్‌లోని మైక్రోసాఫ్ట్ సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆదిత్య సాలాది, యూనివర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.